అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 08 ఏప్రిల్ 2023 పేజీలు : 04

అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఎం.గౌతమి

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఎం.గౌతమి

బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఎం.గౌతమిని శుక్రవారం ప్రభుత్వం నియామకం చేసింది. గతంలో ఇక్కడ పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి విజయనగరం జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది. గతంలో కలెక్టర్ ఎం.గౌతమి అనంతపురం జిల్లాలో ఆర్డీఒగా కూడా పనిచేశారు. అనంతపురం జిల్లా అభివృద్ధిపైన కలెక్టర్ ఎం.గౌతమికి అవగాహన వుంది. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా ప్రజల సమస్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధిపైన పట్టు సాధించారు. ప్రభుత్వం నియామకం చేసిన సచివాలయాలపైన, ప్రభుత్వ కార్యకలాపాలపైన, అదేవిధంగా స్పందన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో కూడా కలెక్టర్ నాగలక్ష్మి ప్రజల మన్ననలు పొందారు. కలెక్టర్ నాగలక్ష్మి రెండేళ్ల కిందట అనంతపురం జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం సాధారణ బదిలీల్లో భాగంగా కలెక్టర్ నాగలక్ష్మి విజయనగరం జిల్లాకు బదిలీ అవడంతో అనంతపురం జిల్లాకు ఎం.గౌతమిని ప్రభుత్వం నియామకం చేసింది. కొత్త జిల్లా కలెక్టర్ నియామకంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బంది మరియు రెవెన్యూ జిల్లా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పేరుకే మహిళా ప్రజాప్రతినిధి పెత్తనం అంతా భర్తదే

- మండలానికో సమీప బంధువు ఇన్‌చార్జ్ ఎమ్మెల్యేగా కొనసాగింపు
- యువగళం పాదయాత్రలో నారాలోకేష్

800 కిలోమీటర్ల మైలురాయి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ చేపట్టినటువంటి యువగళం పాదయాత్ర శుక్రవారం ప్రారంభించగా ఎనిమిది వందల కిలోమీటర్ల శిలాఫలకాన్ని శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ హోం మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప, పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్‌రాజు, గాండ్ల కార్పోరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షిల ఆధ్వర్యంలో శిలాఫకాన్ని ప్రారంభిస్తూ గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో ఎనిమిది వందల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరుగింది. అందులో భాగంగానే ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చీనీ కాయల ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించడం జరుగుతుందని ఉద్యాన పంటలకు అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన నియోజకవర్గం మండలంగా గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామాలు ఎంతో ప్రసిద్ధి గాంయాన్నారు. అందులో భాగంగానే ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఈ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించడం జరుగుతుందని ఆయన ఆ గ్రామ ప్రజలకు హామీనిస్తూ.. యువగళం పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. పాదయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ వాహనాలతో తరలిరాగా దారి పొడవునా జన సమూహంతో నారా లోకేష్‌కు ఘన స్వాగతం తెలియజేస్తూ గజమాలతో ఆయన సత్కరిస్తూ స్వాగత సుమాంజలులు తెలియజేశారు. అనంతరం గార్లదిన్నె మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సభా ప్రాంగణంలో నారా లోకేష్ మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిచినప్పటికీ ఎమ్మెల్యే దంపతులకు జంట పదవులు ఉన్నప్పటికి నియోజకవర్గ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని పాదయాత్రలో రోడ్లన్నీ చూస్తున్నప్పటికీ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో వేసిన రోడ్లనే నేటికీ గుంతల మయంగా ఉన్నా నూతన రోడ్లు కూడా నిర్మించకపోవడం చాలా దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఉందని వారికి ధనార్జనే ధ్యేయంగా మండలానికి ఒక సమీప బంధువుని ఇన్‌చార్జ్ ఎమ్మెల్యేగా కొనసాగింపు చేస్తూ వారికి కావలసినటువంటి ఆదాయ వనరులను చేకూర్చుకుంటున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజానీకాని సమస్యలు ఎక్కడ పట్టించుకోవడం లేదని ఆయన బహిరంగ సమావేశంలో తెలియజేశారు.

800 కిలోమీటర్లకు చేరుకున్న లోకేష్ పాదయాత్ర

- మర్తాడు వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేష్
- మర్తాడు వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతానని హామీ
- పాదయాత్రలో నారా లోకేష్‌తోపాటు ఎమ్మెల్యే బాలకృష్ణ

పాదయాత్రలో నారా లోకేష్‌కు మద్దతుగా సినీ నటుడు బాలకృష్ణ

అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం నాటికి 800 కిలోమీటర్లకు చేరుకుంది. అనం తపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామం వద్ద పాదయాత్ర 800 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా శిలా ఫలకా న్ని నారా లోకేష్ ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్తాడు గ్రామం వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు.

పాదయాత్రలో ఆకర్షణగా నిలిచిన గంజాయి వద్దు బ్రో టోపీలు

యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మర్తాడు వద్ద నుంచి గార్లదిన్నె వరకు పాదయాత్ర నిర్వహిం చారు. ఈ పాద యాత్రలో నారా లోకేస్‌కు మద్దతుగా సినీ నటుడు బాలకృష్ణ కూడా పాల్గొనడంతో కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ వచ్చింది. దారి వెంట భారీ ఎత్తున ప్రజలు పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌తో సెల్ఫీ తీసుకున్నారు. పాదయాత్ర టీడీపీకి జోష్ నింపే విధంగా జరుగుతుండటంతో కార్యకర్తలు ఆనందంలో ఉన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగనమల టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వద్దు బ్రో.. : యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యే బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో గంజాయి వద్దు బ్రో.. అని రాసి ఉన్న టోపీలను పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగానారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో గంజాయి ఎక్కువైందని, తిరుమలలో కూడా గంజాయి దొరుకుతోందని, యువత నాశనం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో 40వేల కోట్ల విలువ విలువ చేసే గంజాయిని తగలబెడితే.. ఇప్పుడు ఏకంగా వైసీపీ నాయకులే గంజాయి పంటలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను పాదయాత్ర చేస్తుండగా చంద్రగిరిలో ఓ తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయిందని చెప్పిన సంఘటన నన్ను కలిచి వేసిందన్నారు. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. పాదయాత్రలో భాగంగా గార్లదిన్నెలో జరిగిన భారీ బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వ పాలనపై విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనను పెకిలించి టీడీపీని గెలిపించాలని టీడీపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

పాదయాత్రలో బాలకృష్ణకు నాగలిని బహుకరిస్తున్న అభిమానులు

జగన్ సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతృప్తి

- వైసీపీకి మరో మారు అండగా నిలుద్దాం - జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత

కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని నవోదయ కాలనీలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల పట్ల వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం బాగుందా ప్రస్తుత ప్రభుత్వం బాగుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరు బాగుందా, ఇంకా ఏమైనా మార్పు కావాలా అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఉంటారా అని ఆరా తీశారు. ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరులో ఇంకా ఏమైనా మార్పులు చేయాలా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్రంలో 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకుంటున్నారన్నారు.

ఏ గడప వద్దకు వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సంతృప్తిగాచెబుతున్నారని, మా నమ్మకం నువ్వే జగన్ అన్న నినాదం ప్రజల నుంచి వ్యక్తం అవుతోందన్నారు. ఈ తరం బాగుపడాలన్న, భవిష్యత్తు తరాలకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలన్నా వైసీపీ అధికారంలో ఉండాలని, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, నగర మేయర్ మహ్మద్ వసీం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు, జేసిఎస్ కన్వీనర్ చింతకుంట మధుతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

దేశంలోనే వినూత్నంగా జగనన్నే మా భవిష్యత్తు

- ప్రజాలంతా మా నమ్మకం నువ్వే జగన్.. అంటున్నారు - ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు
- చెప్పాడంటే చేస్తాడంతే.. ! - ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే , సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివిసిద్దారెడ్డి

కదిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో జరగని వినూత్న కార్యక్రమం.. జగనన్నే మా భవిష్యత్తు అని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవం తం చేయాలని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్ట ణంలోని 8వ వార్డు పరిధిలోని వాటర్ ట్యాంకు ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. గతంలో ఏ ప్రభు త్వం చేయని విధంగా వైకాపా సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకు ంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రతిష్టా త్మకంగా చేపట్టి న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మాన్ని శుక్రవారం పట్టణంలో ప్రారం భించామన్నారు. ప్రజలందరూ మానమ్మ కం నువ్వే జగన్ అంటు న్నారని తెలిపారు. ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వ పనితీరు, వైకాపా సర్కార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరి స్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా కూడా తీసుకోనటువంటి విప్లవాత్మకమైన నిర్ణ యాలను జగన్ టీసుకుని ప్రజా సంక్షేమానికి పాటు పడ్డారని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్ప కుండా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుంద న్నారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచు కుంటున్న మా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ నాయకులు బురద జల్లే కార్యక్ర మం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలను మోసం చేయడంలో తప్పా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట లేదని దుయ్య బట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా 1.40 లక్షల ఉద్యోగాలను కల్పించామని, మరో 2.40 లక్షల వాలెంటీర్ల ఉద్యోగాలను నిరుద్యోగులకు ఉపాధి అవకాశంగా కల్పించా మన్నారు. చంద్ర బాబు 14 ఏళ్ల అధికారంలో ఉండి 30వేల మం దికి కూడా ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నా రు. వైకాపా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి మంత్రి వర్గం నుంచి వార్డు మెంబర్ వరకు 50శాతం పై చిలుకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టా న్ని తీసుకొచ్చారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలను చంద్రబాబు అవహేళనగా మాట్లా డారని, ప్రజలు ఇప్పటికీ గుర్తు పెట్టుకున్నారన్నారు. నియోజకవ ర్గంలో బిసి సామాజిక వర్గానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా మని, జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రజలను మభ్య పెట్టడానికి ఇష్టాను సారంగా ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బైపాస్ రోడ్డునిర్మిస్తామని ఒకటికి రెండు సార్లు శంఖుస్థా పనలు చేసి ప్రజలను మోసం చేశారని, జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని, రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నాయకులు అపద్దాలు మాని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. అనంతరం 8వ వార్డులో పర్య టించి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్య లను అడిగి తెలుసుకుని వైకాపా సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాది క్, వైస్ చైర్మన్ గంగాదేవి, వైకాపా మాజీ నియో జకవర్గ సమన్వయ కర్త ఇస్మాయిల్, ఖాద్రి ఆలయ చైర్మన్ గోపాల కృష్ణ, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ ఆవుల వెంకటనారా యణరెడ్డి, ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు పిచ్చిలి శంకర్, షాను, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్,ఏప్రిల్07ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రజలందరు జగనన్నే మా భవిష్యత్, జగనన్న నువ్వే మా నమ్మకం అనే దృఢ సంకల్పంతో జీవించడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ బోయ రిగిజమ్మ,వైఎస్సార్‌సిపి అధ్యక్షులు పైలా నరసింహయ్య,మండల,స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి సిఎం అయిన తరువాత రాష్ట్రంలోని ప్రజలను ఏవిధంగా కాపాడి రాష్ట్రంలో లనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళుతున్నారో,లక్షలాదిమందికి ఉపాధి కల్పించేందుకు ఏవిధంగా పరిశ్రమలు తీసుకొస్తున్నారో,ఆదాయ వనరులు ఏవిధంగా పెంపొందిస్తున్నారో,గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం ఏ విధంగా చెల్లిస్తున్నారో అనే విషయాలు ప్రజలందరికి తెలియజేయాలన్నా రు. టిడిపి పాలనలో ఆదాయంతా పెత్తందా రులు, బడాబాబుల చేతెల్లోకి ఎందుకు వెళ్లి పోయిందో ప్రజలందరికి తెలియజేస్తామన్నారు. అదే విధంగా వైఎస్సా ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల ఖాతాల్లోకి ఏ విధంగా డబ్బులు జమ చేస్తోందొ ప్రజలకు వివరిస్తామ న్నారు. చిత్తశుద్ధి కల్గిన నాయ కుడు, మానవ తావాది ముఖ్యమంత్రి అయితేనే ఇవన్నీ సాధ్యమయ్యా యన్నారు. వలంటర్లీ సహకారంతో సచివాల యాల కన్వీనర్లు, గృహసారథులు,ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించాలన్నారు.అన్ని వర్గాల వారిని బతికించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి గడపకూ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్స్, డైరెక్టర్లు, ఎంపిపిలు, వైఎస్ ఎంపిపిలు,జెడ్పిటిసిలు,మండల కన్వీనర్లు,జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు,గృహసారథులు,ఎంపిటిసిలు,సర్పంచు లు,నాయకులు,స్టోర్ డీలర్లు,కార్యకర్తలు, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్ల ఆవిష్కరిస్తున్న దృశ్యం.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

ఇంటింటికీ ప్రచారం చేస్తున్న వైకాపా నాయకులు

బెలుగుప్ప, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపిపి పెద్దన్న, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజి నేయులు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కర్యాక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి వారికి జగనన్న చేసిన పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మిస్డ్ కాల్ ఇవ్వాలని, స్టిక్కర్‌ను అతికించారు. గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమ పథకాలకు, జగనన్న చేసిన సంక్షేమపథకాల తేడాలను గమనించాలన్నారు. రానున్న 2024లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కరుణాకర్, సర్పంచు సాలిభాయ్, పాతన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, తిమ్మారెడ్డి, నాగిరెడ్డి, వాలెంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంను ప్రారంభించిన ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న వైసీపి నాయకులు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 07 ప్రభాతవార్త, : మండలంలోని తీటకల్లు, కుర్లగుండ, యనకల్లు గ్రామాలలో జగనన్న నువ్వే మానమ్మకం కార్యక్రమంను వైసీపి నాయకులు సచివాలయ కన్వినర్‌లు, గ్రుహసారదులు ఎంపిపి అధ్యక్షతన పార్టీ ఆదేశాల మేరకు, మంత్రి అశీస్సులతో కార్యక్రమంను ప్రారంభించారు. ప్రతి ఇంటికివెళ్ళి కార్యక్రమంను ప్రజలకు వివరించారు రాబోఏ ఎన్నికల్లో వైసీపిని జగన్‌అన్న ప్రజలకు చేసిన సేవలకు 2024 ఎన్నికల్లో వైసీపి పార్టీని గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, కన్వినర్ బసవరాజు, పాలబండ్ల చంద్రశేకర్, సర్పంచ్‌లు కవితమ్మ, రామ్మెహన్, ఎంపిటీసీలు తిప్పేస్వామి, నాయకులు అయ్యన్న, శంకరప్ప, సచివాలయ కన్వినర్‌లు, గ్రుహసారదులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

రథోత్సవంలో అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని సింగేపల్లి గ్రామ సమీపం లోగల మూడు నదుల కలయికలో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద రథోత్సవం సందర్భంగా పాల్గన్న భక్తాదులకు సింగేపల్లి నివాసం బొంబాయి ఈరన్న తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు మండలంలోని టీడీపీ కార్యకర్తలు, మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, ఎర్రగుంట్ల వెంకటేషులు, కొత్తపల్లి మహేష్, కృష్ణ, పయ్యావుల నాగరాజు, నర్సరి శ్రీనివాసులు, ఉద్దేహాల్ నాగరాజు, అప్పారావు, మోహన్, మండల యూత్ నాయకులు రాము, శీనప్ప, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ సౌజన్యంతో పేదపిల్లలకు మెడికల్ కిట్లు పంపిణీ


పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని పులేరు రోడ్డులో వున్న సత్యసాయి అక్షరజ్యోతి అనే స్వచ్ఛంధ సంస్థ పేద పిల్లలకు రెడ్ క్రాస్ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంత రం జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ పుట్టపర్తి జిల్లా చైర్మన్ జిఎం శేఖర్ ఇతర సభ్యులు బిజెపి నేతల చేతుల మీదుగా పేదపిల్లలకు మెడికల్‌కిట్లను పంపిణీచేశారు. ఈ సందర్భం గా ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులు, జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ జిఎం శేఖర్ మాట్లాడుతూ అక్షరాస్యత అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని వారి భవిష్యత్తును మారుస్తుందన్నారు. మనిషి విజ్ఞా నాన్ని మేదశక్తిని పెంచుతుందని, మనిషి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరు శుభ్రంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లలు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లవల్లే సంపూర్ణమైన ఆరోగ్యం వుంటుందని మంచి అలవాటుతో మంచి అలవాటుతో మంచి ఆరోగ్యం పొందవచ్చన్నారు. దేశంలో బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం భారతీయ జనతాపార్టీ ఎంతో కృషి చేస్తుందని ఈ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రధాన కార్యదర్శి శ్రీవిశ్వనాథ, రాష్ట్ర కేంద్ర ఖాదీబోర్డు మాజీచైర్మన్ చంద్రమౌళి, ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కెవి చలపతి, పారిశ్రామికవేత్త సినీ నిర్మాత జిఎం సురేష్, సంఘ సేవకులు ఉపాధ్యాయులు జగదీష్, రెడ్‌క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, రెడ్‌క్రాస్ సభ్యులు సాయిదర్శిని, మేదర శ్రీనివాసులు, ముంతాజమ్మ, సద్దా వెంకటాచలం, శంకర, అశోక్, లక్ష్మీనరసు, కాటేపల్లి నరేష్, కాచర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

హరికృష్ణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు

హరికృష్ణ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : గోరంట్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తోట ఈశ్వర్‌రెడ్డి కుమారుడు తోట హరికృష్ణరెడ్డి గత రెండు రోజుల క్రితం ఈతకు వెళ్లి బావిలో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నేతలు శుక్రవారం ఈశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులు పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ జిఎం శేఖర్, జిఎం సురేష్, కేంద్ర వ్యవసాయశాఖ సభ్యులు రమేష్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కెవి చలపతి, స్థానిక నాయకులు బొట్టు శ్రీనివాసులు, ముద్దుకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మా నమ్మకం నువ్వే జగన్ ప్రారంభం

- హిందూపురాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే బాలయ్య
- ఎంఎల్‌సి విమర్శలు

స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న ఎంఎల్‌సి, తదితరులు

హిందూపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో అధికారపార్టీ గృహ సారథులతో పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రారంభించిన క్రమం లో హిందూపురంలో ఎంఎల్‌సి ఇక్బాల్ శ్రీకారం చుట్టారు. తొలుత పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో సిఎం జగన్ వినూత్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. మరలా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలుసుకున్న పవన్, టిడిపి తోడేళ్ల బ్యాచ్ ఏకమై కుయుక్తులు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 80 లక్షల ఇళ్లకు ఈ నెల 21వతేదీలోపు గృహసారథులు, సచివాలయం కన్వీనర్ల కో ఆర్డినేషన్‌తో పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి వారి అనుమతితో జగన్ స్టిక్కర్లు, సెల్‌ఫోన్లకు జగన్ స్టిక్కర్లు అతికించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ఆరు నెలల్లో రెండుసార్లు కొన్ని గంటలు మాత్రమే ఇక్కడ శుభకార్యాలకు వచ్చి వెళ్లాడన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఏమి చేశారని ప్రశ్నించారు. అనంతరం మండలంలోని చలివెందుల గ్రామానికి వెళ్లి ఇంటింటికి ఎంఎల్‌సి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు మద్దన జయప్ప, తదితరులతో పాటు ఉపేంద్ర, లతీఫ్‌సేట్, రహమత్, తదితరులు పాల్గొన్నారు.

చలివెందులలో ఇంటింటా కార్యక్రమం దృశ్యం

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుడిబండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ వ ఇరగహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి గుండుమల తిప్పేస్వామి అహర్నిశలు కష్టపడ్డారని, వారి కృషితోనే మడకశిర పట్టణంలో రోడ్లు విస్తరణ పనులు పూర్తి చేశారని, అ లాగే విద్యకు పెద్ద పీట వేస్తూ నియోజకవర్గానికి మూడు గురుకుల పాఠశాలలు ఏర్పాటయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. తదనంతరం ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అలాగే రాళ్లపల్లి మసీదులో మైనార్టీసెల్ అధ్యక్షులు నజీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు బిర్యానిని అందజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, దుర్గేష్, లాయర్ శివకుమార్, వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరప్ప, భీమరాజు, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, రాజేంద్రనాయకులు రవిస్వామి, నజీబ్, దాదు, రియాజ్, నూరాన్ సాబ్, నాగరాజు, శ్రీకాంత్, చిత్రశేఖర్, రామచంద్ర, మాస్, నరసప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మసీదులో ముస్లిం సోదరులు

టిడిపి నాయకుడునాగప్ప మృతి

- నివాళులర్పించి బి.కె టిడిపి శ్రేణులు

మృతుని భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న బి.కె. టిడిపి శ్రేణులు

రొద్దం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండలం లోని చిన్నమంతురు గ్రామానికి చెందిన తన సమీప బంధువు టిడిపి నాయకుడు నాగప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోకవర్గం ఇంచార్జ్ బి. కె. పార్థసారథి, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిఆ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, కన్వీనర్ నరహరి, తాడంగి పల్లి సర్పంచ్ మంజు, రామాంజినేయులు, ఎర్రిస్వామి, వెంకటేష్, రాము, శంకర్ నరసింహారెడ్డి, శ్రీనివాసులు, రవి పవన్ తిమ్మయ్య లక్ష్మన్న వెంకటరమణప్ప లు మృతుడు నాగప్ప భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు.

రైతుసభకు టిడిపి శ్రేణులు తరలిరావాలి

- మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌడ్

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం గార్లదిన్నెలో జరగనున్న రైతుబహిరంగ సభకు టిడిపి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో మండల స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎంఎల్‌సి ఎన్నికల్లో తేదేపా అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రీతిన సమావేశానికి పెద్దఎత్తున కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ, గ్రామీణ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుత్తిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : గుత్తి, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు శోకతప్త హృదయాలతో నిర్వహించుకున్నారు. క్రైస్తవుల ఆరాధ్యదైవమైన ఏసుప్రభువుకు శిలువ వేసిన రోజు కావడంతో గత 40 రోజులుగా ఉపవాస దీక్షలు చేపట్టిన క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు గావించారు. తదుపరి దీక్ష విరమణ చేశారు. కాగా ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకోనున్నారు.

ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు పంపిణీ

కనగానపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని తగరకుంట మసీదులో శుక్రవారం ముస్లిం రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహాయ సహకారాలతో ఖర్జూరా పండ్లు స్థానిక వైకాపా నాయకులు అందజేశారు. స్థానిక ఎంపిటిసి నలప గారి కృష్ణారెడ్డి, పంచాయితీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు కొత్తపల్లి మాధవరెడ్డి, సోమేనాయక్, సద్దల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి పాలికెచే వాహనాల ద్వారా ఓటు జాగృతి జాతా

చెత్త తరలించే వాహనాల ద్వారా ఓటు జాగృతి జాతా దృశ్యం

బళ్లారి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త ; బళ్లారి మహానగర పాలికె యంత్రాంగం ఆధ్వర్యంలో దిననిత్యం సార్వ జనికుల నుంచి చెత్తను సేకరించి తీసుకెళ్లే వాహనాల ద్వారా శుక్రవారం నాడు ఓటు జాగృతి కల్పించేందుకు జాతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా పంచాయతీ, మహానగరపాలికెల సంయుక్తాధ్వర్యంలో జిల్లా స్టీప్ సమితి నేతృత్వంలో 2023 సార్వత్రిక విధానసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్క పౌరుడు ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించడం ద్వారా సుభద్రమైన దేశ నిర్మాణంలో భాగం కావాలని, ఓటు హక్కు నుంచి ఎవరూ దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో ఓటు జాగృతి జాతాను నగరంలోని ప్రముఖ రోడ్ల మీదుగా ఓటు జాగృతి ప్రచారాన్ని మైకుల ద్వారా చేపట్టినట్లు బళ్లారి సిటీ-94 అసెంబ్లీ క్షేత్రం ఎన్నికల అధికారి, కమిషనర్ ఎస్.ఎన్.రుద్రేష్ తెలిపారు. సుధాక్రాస్‌లోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాల నుంచి పచ్చజెండా ఊపి జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంలో అబ్దుల్‌రహమాన్, శ్రీనివాస్, హర్షవర్ధన్, కిరణ్‌కుమార్, మహానగరపాలికె వాహనాల పర్యవేక్షణ హెల్త్ ఇన్‌స్పెక్టర్ తిప్పేస్వామిలతో పాటు నగర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

హంపీలో వైభవంగా బ్రహ్మ రథోత్సవం

భక్తజన సందోహం నడుమ జరుగుతున్న హంపీ జోడి రథోత్సవం

బళ్లారి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త ; విశ్వవిఖ్యాత పర్యాట క స్థలమైన హంపీ లో శ్రీ పంపావిరు పాక్షేశ్వర స్వామి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామిల బ్రహ్మ రథోత్సవం హంపీ లోని చారిత్రక రథవీధిలో లక్షలాది మంది భక్త జనసం దోహం నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. హంపయ్య పౌర్ణమి పర్వదినం నాడు హంపీలో జరిగిన విశేష బ్రహ్మ రథోత్సవం తిలకించేందుకు లక్షల సంఖ్యలో భక్తజనం పోటెత్తింది. తమ ఆరాధ్య దైవాన్ని కనులతీరా దర్శనం చేసుకుని రథోత్సవం తిలకించారు. తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు రథంపైకి అరటికాయలు విసిరి తమ భక్తిని చాటుకున్నారు. బ్రహ్మ రథోత్సవానికి హంపీ చుట్టుపక్కల గ్రామాల నుంచేగాక హోస్పేట, గంగావతి, కొప్పళ, కంప్లీ, గదగ్, రాయచూరు తదితర ప్రాంతాల నుంచి ప్రజలు హాజరయ్యారు. బ్రహ్మరథోత్సవం సందర్భంగా వివిధ ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీ పంపా విరుపాక్షేశ్వరస్వామి కళ్యాణోత్సవం జరగగా, శ్రీ వాల్మీకి రచించిన శ్రీమద్రామాయణం గురించి పారాయణం కూడా జరిగింది. బ్రహ్మ రథోత్సవం మడితేరు, ధ్వజం, బావుట వేలం కూడా జరిగింది. విజయనగర సామ్రాజ్యపు మహారాజు శ్రీకృష్ణ దేవరాయలు తన పట్టాభిషేకం సమయంలో కానుకగా ఇచ్చిన బంగారు రత్నాల ముఖకవచాన్ని విరుపాక్షేశ్వరస్వామి విగ్రహానికి ఆలయం పూజారులు అలంకరించారు. పొరుగున గల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిదర్శనం చేసుకున్నారు.

10న జేడీఎస్ ఎన్నికల ప్రచారసభ

- మాజీ సీఎం హెచ్.డి.కుమారస్వామిచే బళ్లారి, కురుగోడు సభల్లో ప్రసంగం

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు సోమన్నగౌడ

బళ్లారి, ఏప్రిల్07, ప్రభాతవార్త ;

మే 10న జరగనున్న కర్ణాటక విధానసభ ఎన్నికల నేపథ్యంలో జేడీఎస్ అధినేత, కర్ణాటక మాజీ సీఎం హెచ్.డి.కుమారస్వామి ఈనెల 10వ తేదీన బళ్లారి, కురుగోడులలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారని జిల్లా జేడీఎస్ అధ్యక్షుడు సోమన్నగౌడ తెలిపారు. జేడీఎస్ కార్యాలయంలో శుక్రవారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన ప్రస్తుతం రాష్ట్రంలో జేడీఎస్ పరంగా హవా ఉన్నదని, ప్రజలు మార్పు కోరుతున్నారని, హెచ్.డి.కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన జనపర యోజనలు, అభివృద్ధి పనుల పట్ల ప్రజలు ఉత్తమరీతిలో శ్లాఘించారని, మళ్లీ సీఎంగా కుమారస్వామి కావాలన్న సంకల్పం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. కుమారస్వామి ఈనెల 10వ తేదీన హిరియూరు నుంచి బళ్లారికి చేరుకుంటారు. బళ్లారి హెలిప్యాడ్ నుంచి నగరంలోని గుగ్గరహట్టి ప్రాంతంలో కృష్ణ కాలనీలో జరిగే జేడీఎస్ బృహత్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. రాష్ట్రంలోని 224 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 123 స్థానాలను జేడీఎస్ అభ్యర్థులు గెలుపొందేందుకు అన్నివిధాలా సన్నద్ధమైనట్లు, ఈ నేపథ్యంలో జేడీఎస్ పార్టీ రూపొందించిన పంచరత్న యోజన గురించి బహిరంగ సభల్లో ప్రజలకు కుమారస్వామి వివరించి చెబుతారని తెలిపారు. ఈసారి అఖండ బళ్లారి జిల్లాలో మూడు నుంచి నాలుగు స్థానాల్లో జేడీఎస్ పార్టీ గెలుస్తుందని తెలిపిన సోమన్నగౌడ సండూరు క్షేత్రం అభ్యర్థి సోమప్ప ఇప్పటికే ప్రచార కార్యంలో చురుగ్గా పాల్గొంటున్నారు. కంప్లీ నుంచి రాజునాయక్ కూడా తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటున్నారని, కురుగోడు నాడగౌడ మైదానంలో జరిగే బృహత్ సభలో కుమారస్వామి పాల్గొంటారని చెప్పారు. శిరుగుప్పలో పరమేశ్వర్‌నాయక్ జేడీఎస్ అభ్యర్థిగా ఉంటారని, త్వరలోనే ఆయనకు టికెట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. బళ్లారి రూరల్ క్షేత్రం నుంచి ఇద్దరు అభ్యర్థులు ఆశావహులుగా ఉన్నట్లు, త్వరలోనే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. బళ్లారి నగరంలో జేడీఎస్ అభ్యర్థి మున్నాభాయి విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారని, దాదాపు అన్నివార్డుల్లోనూ మున్నాభాయికి ప్రజల నుంచి మద్దతు లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంలో జేడీఎస్ పార్టీ నాయకులు మీనల్లి తాయన్న, అభ్యర్థి మున్నాభాయి, బండేగౌడ, డి.విజయ్‌కుమార్, కిరణ్‌కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పుష్ప, కార్యాధ్యక్షురాలు ఉషా, భవానీ, విజయ, రాజేశ్వరి, ఇందు తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ 10న జరిగే జేడీఎస్ బహిరంగ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీఎం ఇబ్రహీం, ఎమ్మెల్సీ తిప్పేస్వామి, సింధనూరు ఎమ్మెల్యే వెంకటరావునాడగౌడ, మాజీ మంత్రి నభి, నూర్ తదితర అనేక మంది నాయకులు పాల్గొంటారని చెప్పారు.

కబేళాలకు తరలుతున్న పశుసంపద కళ్లు మూసుకున్న అధికారగణం

- ఒక వారానికి వందల సంఖ్యలో పశువులు కేరళకు అక్రమ రవాణా

పశువులను కంటైనర్‌లో తరలిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మన దేశానికి వెన్నెముక వ్యవసాయం. ఆ వ్యవసాయంలో రైతన్నలకు వెన్నుదన్నుగా ఉన్నది పాడి పశువులు. ఇది మనకు అనాదిగా వస్తున్న సాంప్రదాయం. కంచుయుగం నాటికి, సా.శ.పూ 5000-4000 నాటికి నువేరియన్లకు వ్యవసాయ కూలీలు వున్నారు. వ్యవసాయంలో వాడుకునేందుకు గాను పశుపోషణ చేయడం వేల సంవత్సరాలుగా జరుగుతోంది. కానీ ఈనాడు వాస్తవ పరిస్థితులు దుర్భిన్నంగా వుంటున్నాయి. రైతు రాజ్యమే తమ పార్టీ అభిమతం వారి సంక్షేమం మా ధ్యేయమంటూ ప్రచారా ఆర్భాటాలు వక్కి వక్కాణించే పాలకులు మాటలకు గ్రామీణ ప్రాంతంలో జరుగుతున్న వాస్తవిక విషయాలకు పొంతన కుదరడం లేదనడానికి నిదర్శనమే ఈ సంఘటనలు. వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దులను పాలిచ్చే ఆవులను ఎనుములను పదుల సంఖ్యలో టాటా వాహనాల్లో గోరంట్ల పశువుల సంత నుండి మండంలోని ఒకచోటకు తీసుకెళ్లి అక్కడ ఒక్కొక్క కంటైనర్‌లో 70 నుండి 80 పశువుల దాకా కుక్కి కాళ్లు విరిచి కంటైనర్‌లో వేసి గాలికూడా ప్రవేశించని విధంగా కంటైనర్లలో అక్రమంగా తరలిస్తున్న వైనం ప్రతి గురువారం గోరంట్ల పశువుల సంతలో జరుగుతున్న వైనం. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని కియా పరిశ్రమలకు వస్తున్న కంటైనర్లుగా భావిస్తారని అలాంటి వాహనాల్లోనే అక్రమార్కులు తమ అక్రమ రవాణాను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తంతు ప్రతి వారం జరుగుతూనే వుంది. వివరాలు ఇలా వున్నాయి. ప్రతి గురువారం గోరంట్ల పట్టణంలో పశువుల వారపుసంత మార్కెట్‌యార్డులో జరుగుతున్న విషయం విదితమే. కానీ ఇక్కడ వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దులు పాలిచ్చే ఆవులు కొనుగోలు అమ్మకాలు నిర్వహించుకోవచ్చని ప్రభుత్వ ఆదేశాలు వున్నాయి. ఇక్కడ వాటికి విరుద్దంగా వ్యవసాయానికి పనికిపచ్చే ఎద్దులు, పాలిచ్చే ఆవులు, చిన్న చిన్న లేగదూడలు, గేదెలు, బలసిన ఆంబోతులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులు ఇక్కడ దళారులతో కుమ్మక్కై రైతులను అమాయక ప్రజలను మోసం చేసి కొనుగోలు చేసి కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లోని కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ ఇదివరలోనే మార్కెట్‌యార్డులోనికి కంటైనర్లు రాకూడదని, పశువులను అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించరాదని స్థానిక పోలీసులు ఆంక్షలు విధించడంతో అక్రమంగా పశువులను తరలిస్తున్న దళారులకు కళ్లెం వేసినట్లు అయింది. ఇలా సాధ్యం కాదన్న ఆలోచనతో మార్కెట్‌యార్డు నుండి పశువులను బయట ప్రాంతాల్లోని ఒక చోటుకు తరలించి అక్కడ కంటైనర్‌లోకి ఎక్కించి తీసుకెళుతున్న వైనం మండలంలోని పలు గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విషయం కాస్తా మీడియా కంటపడింది. ఈ దృశ్యం మండల పరిధిలోని కరావులపల్లితాండా ఆంజనేయస్వామి సమీప పొలాల్లో తాండాకు సంబంధించిన వ్యక్తి ఈ వ్యవహారం అంతా నడిపిస్తూ అక్రమంగా పశువులను కంటైనర్‌లో ఇతర రాష్ట్రాలకు

03ATP07_03ATP07.qxd 07-04-2023 PM 11:33 Page 1

.డా.ఎస్ఆర్.సదాశివరెడ్డికి భీమ్రావ్ అంబేద్కర్ రత్న అవార్డు
- బెంగుళూరు విశ్వవిద్యాలయం వారు ప్రదానం

భీమ్రావ్ అంబేద్కర్ రత్న అవార్డు

భీమ్రావ్ అంబేద్కర్ రత్న అవార్డు ను ప్రదానం చేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న డా.ఎస్ఆర్.సదాశివరెడ్డి

ఎస్కేయూ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సంయుక్త ఆచార్యులు, ఎస్కేయూ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఆర్.సదాశివరెడ్డికి బెంగుళూరు విశ్వవిద్యాలయం వారు భీమ్‌రావ్ అంబేద్కర్ రత్న అవార్డు అందజేశారు. ఈయన గతంలో చేసిన సామాజిక ఉద్యమాలు ఇటీవల కరోనా కాలంలో, అంతకు ముందు వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన సహాయ కార్యక్రమాలకు ఈ అవార్డు అందించారు. అవార్డుతో పాటుగా 25వేల రూపాయలు నగదును కూడా అందించారు. ఈ సందర్భంగా నీలకంఠాపురం సదాశివరెడ్డి మాట్లాడుతూ.. ఈ అవార్డు నా ఒక్కనికి వచ్చిన అవార్డు కాదు. గతంలో మేము చేసిన ఉద్యమాలు, సేవా కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ అవార్డు అంకితం అని అన్నారు. అలాగే సేవా కార్యక్రమాలలో పాల్గొన్న సిద్ధ సమాధి యోగ సాధకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంకా ముఖ్యంగా ఈ సహాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ అవార్డు చెందుతుందని, వారందరి ప్రతినిధిగా మాత్రమే నేను అవార్డు అందుకున్నానని అన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, మరింత సామాజిక స్పృహ తోటి ముందుకెళ్లడానికి ఈఅవార్డు దోహదపడుతుందని అన్నారు.

అవినీతి అనకొండలా.... మమ్మల్ని విమర్శించేది
- మీ అవినీతి.. అభివృద్ధికి చర్చకు సిద్ధమా - వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి

మాట్లాడుతున్న యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అవినీతి అనకొండలైన నారా లోకేష్... పయ్యావుల కేశవ్‌లు మా కుటుంబాన్ని విమర్శించే నైతికత ఎక్కడుందని వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డి నేటర్ ప్రణయ్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జిల్లా వైకాపా కార్యాలయంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహ న్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వల రాజేష్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతికి కేరాఫ్ అయిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌లు పక్కన పెట్టుకుని నారా లోకేష్ నీతులు చెప్పడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో భూ కబ్జాలు, పేకాట, గాలిమరల కంపెనీల్లో కమీషన్ల వెనుక పయ్యావుల సోదరులు ఉన్నారని విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఎవరిని అడిగినా పర్సెంటేజీల కేశవ్ అని చెబుతారని, ఆరోపించారు. అభివృద్ధిపైన అయినా సరే.. మీ అవినీతిపైన అయినా సరే చర్చకు నేను సిద్ధమని మీరు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. ఏపి ఫైబర్‌నెట్‌లో స్కామ్ చేసింది చంద్రబాబు , లోకేష్‌లు అని, ఇలాంటి వారు అవినీతి గురించి మాట్లాడుతారా అని ధ్వజమెత్తారు. పాద యాత్ర అంటే ప్రజల కష్టా లు తెలుసుకోవడానికి చేప ట్టాలి కానీ, అందుకు భిన్నంగా నారా లోకేష్ వైసీ పీ నేతలను ఎమ్మెల్యేలను విమర్శలు చేయడానికి మాత్రమే పాద యాత్ర చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు విశ్వసి ంచరని ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట మరోమారు నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్ప టికైనా దిగజారుడు రాజకీయాలు నారాలోకేష్ మానుకోవాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో కూడేరు వైస్ ఎంపిపి దేవ తదితరులు పాల్గొన్నారు.

మానవాళి పాపాల కోసం సిలువపై ప్రాణాలు అర్పించిన జీసస్
- ఘనంగా పి.యాలేరులో గుడ్‌ఫ్రైడే వేడుకలు

పి.యాలేరు గ్రామంలో క్రీస్తు వేషదా రుణలో శిలువ మోస్తూన్న క్రైస్తవ సోదరులు

ఆత్మకూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలో గల క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పి.యాలేరులో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని, క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పి.యాలేరులో గల క్యాథిలిక్ చర్చ్ నందు ఏర్పాటుచేసిన ప్రార్థనలో ఫాదర్ భాస్కర్ గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను వివరిస్తూ మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలును జీసస్ సిలువపై పణంగాఎట్టాడని, జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారంను బ్లాక్‌ఫ్రైడ్ పిలుస్తారని, యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్‌ఫ్రైడేగా పిలు స్తారన్నారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకొని ప్రార్థనలు చేస్తారన్నారు. మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు శిలువలో తన ప్రాణాలను త్యాగం చేశారని, దీంతో మానవాళి రక్షింపబడ్డారన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇతరుల ఎడల ప్రేమ, జాలీ, దయ కలిగి ఏసుక్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. గ్రామంలో క్రైస్తవ సోదరులు యేసుక్రీస్తు వేషధారణలో శిలువను మోస్తూ, భక్తిగీతాలు పాడుతూ కీర్తించారు. ఈ కార్యక్రమంలో వై.కొత్తపల్లి, కొట్టాల గ్రామాల క్రైస్తవుల సోదరులు పాల్గొన్నారు.

7 సబ్ జూనియర్స్ రంజాన్ ట్రోపీ స్టేట్ టెన్నిస్ బాల్ క్రికెట్‌ఛాంపియన్ షిప్ బాలురు, బాలికలు

మాట్లాడుతున్న అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్యాలయంలో అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పత్రికా విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంభప్రసాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాఘవరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ.. భారతదేశంలోని మొట్టమొదటి సారిగారంజాన్ ట్రోపీ పేరుతో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాలురు, బాలికలు టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఏప్రిల్ 21, 22 తేదీలలో నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసిన జూన్ నెల లో ఆగ్రాలో జరిగే జాతీయ స్థా యి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ.. క్రీడాకారులందరికీ వసతి, గ్రౌండ్, బహు మతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో స్కూల్ సీఈఓ ప్రసాద్, టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోషియేషన్ అబ్జర్వర్‌గా కుళ్లాయప్ప, నాయక్, అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా తదితరు లు పాల్గొన్నారు.

ఈడిగల భవిష్యత్ కార్యచరణపై 9న రౌండ్‌టేబుల్ సమావేశం
- జయప్రదం చేయాలని రాయలసీమ ఈడిగల మేధావుల ఫోరం పిలుపు

రౌండ్ టేబుల్ సమావేశం కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఈడిగ/గౌడ కులస్తుల భవిష్యత్ కార్యచరణపై ఈనెల 9వ తేదిన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని రాయలసీమ ఈడి గల మేధావుల ఫోరం నాయకులు తెలిపారు. రాజకీయ పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలోహాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఫక్షరంనేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిసిలలో చైతన్యవంతమైన కులంగా ఉటూ.. సామాజికంగా ఆర్థికంగా, విద్యా పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఈడిగ/గౌడ కులస్తులకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రాధాన్యత మాత్రం కల్పించడం లేదన్నారు. రాజకీయ పార్టీలు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. అందులో భాగంగానే ఈ నెల 9వ తేదిన ఉదయం 10:30 గంటలకు అనంతపురం నగరంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపాన ఉన్న సాయి తనుశ్రీ ఫంక్షన్ హాలులో రాయలసీమ ఈడిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి ఈడిగ కులస్తులైన గీత కార్మికులు, రైతులు, వ్యాపార వేత్తలు, ఉద్యోగులందరూ తప్పక హాజరై సూచనలు, సలహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు నాగేంద్ర ప్రసాద్‌గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రభాకర్ గౌడ్, గోపినాథ్‌గౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు ఇంట.. తెలుగుదేశం పార్టీ జిల్లా నేతలతో సందడి

బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్యతో టీడీపీ నేతలు

జెండాతో బైక్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ఇంటిలో మర్తాడు గ్రామంలో యువగళ: పాదయాత్రకు వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శ్రీధర్‌నాయుడు తదితరులు ఆవుల కృష్ణయ్య ఇంటికి చేరుకుని వారి కుటుంబసభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలపై ఆవుల కృష్ణయ్యతో చర్చించి అనంతరం వారి కుటుంబ సభ్యులను సరదాగా నవ్వుతూ మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ గ్రామంలో మీ ఇంటి సమీపానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో గర్వించ దగ్గ వషయం అని వారు కృష్ణయ్యను అభినందించారు.

సివిఆర్ వైదానంలో శుభ శుక్రవారం

మొక్కలు నాటుతున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండలంలోని రాయలచెరువులో పలువురు చర్చి ఫాస్టర్లు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామి కవేత్త స్వచ్ఛంధ సేవకులు సివి రమణారెడ్డి ఆధ్వర్యంలో యాడికి, రాయలచె రువు, వేములపాడు గ్రామాలకు చెందిన చర్చిల ఫాస్టర్లు మొక్కలు నాటి ప్రార్థనలు నిర్వహించారు. పచ్చదనం పెంపుకు పేదల్లో వెలుగులు నింపడా నికి సివి రమణారెడ్డి చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. నామమాత్రపు రుసుముతో సాధారణ ఫంక్షన్ల నిర్వహణకు ఈ మైదానాన్ని అద్దెకు ఇవ్వను న్నట్లు సివి రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు గంధం దానమయ్య, రంగారావు, సుధాకర్, క్రైస్తవ సోదరులు లారెన్స్, బాబు, ఇన్న య్య, జగదీష్, రత్నకుమార్, హరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి - ఫోర్టో నేతలు

డిఇఓకి వినతిపత్రం అందజేస్తున్న ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జరగబోయే 10వ తరగతి పరీక్ష మూల్యాంకన కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఫోర్టో ఏపిఎస్ఇఎ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం, ఏసి గోవిందనాయక్‌కి విజ్ఞప్తి చేశారు. ఇందు నిమి త్తమై ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. మూల్యాంకనంకి 60సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులను, గర్భిణీలను, దీర్ఘకాలిక వ్యాధుల, స్వల్ప కాలిక వ్యాధుల వారిని మినహాయించాలని చెప్పారు. అవసరమైన మేరకు ప్రత్యేక సహాయకులను నియమించాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గాలి వెలుతురు ఉండే గదులలో మాత్రమే మూల్యాంక నానికి కేటాయిం చాల న్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, డిటిడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. పెద్దన్న, ఏపిఎస్ఇఏ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్, ఎస్ఎల్‌టిఏ ఆదిశేషయ్య, తులసిదాస్, బిసిటియు కిష్టప్ప, ఎస్ఎపిఇఏ లక్ష్మినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, జియుఎస్ డెగావత్ రవీంద్ర నాయక్, డిడబ్ల్యూటిఎ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాపుల పరిరక్షణకై శిలువ వేయబడ్డ ఏసుక్రీస్తు

పామిడి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త

పాపుల పరిరక్షణకై శిలువ వేయబడ్డ ఏసుక్రీస్తును మనమ ంతా సొంత రక్షకుడిగా అంగీకరి స్తూ ఆయన శిలువలో కార్చిన రక్తంలో పాపాన్ని, దోషాలను శుద్ధీకరించుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని క్రైస్తవ మతపె ద్దలు హితబోధ చేశారు. 'గుడ్‌ఫ్రైడే'ను పురస్కరించుకుని శుక్రవారం వివిద చర్చిల్లో క్రైస్తవులంతా అత్యత భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తును స్తుతిస్తూ ఆరాధించారు. ప్రభువును మనందరి హృదయాల్లోకి చేర్చుకుని నిత్యం స్తుతిస్తూ ఆయన నిర్దేశించిన మార్గంలో పయనించటం ద్వార మనకు నిజమైన 'గుడ్‌ఫ్రైడే' అన్నారు. 'దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివా డునూ నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అగ్రహించెను' అని అందువల్ల సత్యాన్ని తెలుసుకుని ప్రభువును వెంబడించాలి.. స్తుతించాలని వివరించారు. క్షమా పణ, రక్షణ, బాధ్యత, ఎడబాటు, నిత్యజీవం, విజయం, సమర్పణ అంటూ ఏసుక్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలపై వాక్యోపదేశం చేశారు.

సివిఆర్ వైదానంలో శుభ శుక్రవారం

యాడికి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండలంలోని రాయలచెరువులో పలువురు చర్చి ఫాస్టర్లు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామి కవేత్త స్వచ్ఛంధ సేవకులు సివి రమణారెడ్డి ఆధ్వర్యంలో యాడికి, రాయలచె రువు, వేములపాడు గ్రామాలకు చెందిన చర్చిల ఫాస్టర్లు మొక్కలు నాటి ప్రార్థనలు నిర్వహించారు. పచ్చదనం పెంపుకు పేదల్లో వెలుగులు నింపడా నికి సివి రమణారెడ్డి చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. నామమాత్రపు రుసుముతో సాధారణ ఫంక్షన్ల నిర్వహణకు ఈ మైదానాన్ని అద్దెకు ఇవ్వను న్నట్లు సివి రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు గంధం దానమయ్య, రంగారావు, సుధాకర్, క్రైస్తవ సోదరులు లారెన్స్, బాబు, ఇన్న య్య, జగదీష్, రత్నకుమార్, హరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మూత్రాశయ క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండల కేం ద్రంలోని కొండకింద స్థానికంగా నివాసం వుంటున్న మహబూబ్‌పీరా గత కొంతకాలంగా మూత్రాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు, అవుకు నాగరాజు, వార్డు సభ్యులు గుంత తిరుపతి, మేకల రామచంద్ర, ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

అనంత అభివృద్ధి ప్రదాత ప్రభాకర్ చౌదరి
- మీడియా సమావేశంలో మాజీ కార్పోరేటర్లు వెల్లడి

సమావేశంలో మాజీ కార్పోరేటర్లు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి అని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పోరేటర్లు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మాజీ కార్పోరేటర్లు విజయశ్రీరెడ్డి, జానకీ, సరళ, సరోజమ్మ, షరీనాలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను విమర్శించే అర్హత వైసీపీకి లేదన్నారు. అనంత అభివృద్ధిపై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి జరిగిందంటే ఒక్క ప్రభాకర్ చౌదరి వల్లే అని పేర్కొన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనా కాలంలో గనర అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. నగరంలో ఎక్కడ చూసినా గుంతలమయంగా రోడ్లు, చెత్తా చెదారం, నిండి ఉందన్నారు. కనీసం రోడ్లు పూడ్చలేని మీరు నగరాభివృద్ధి ఎలా చేస్తార న్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి నగరంలో ఉంద ని, మీరు చేసింది ఏదీ లేదని ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వంలో మేము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మీరు సిద్ధమా అని పేర్కొన్నారు. గుత్తి రోడ్డు లోని డంపింగ్ యార్డు తొలగిస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీలు మరిచిపోయారని, సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తానన్న ఎమ్మెల్యే ఇంతవరకు అతీగతి లేదన్నారు. మా ప్రభుత్వంలో 6 వేల టిడ్కో ఇల్లు 90 శాతం పనులు పూర్తి చేసిన మిగతా పనులు పూర్తి చేసి ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో మీ ప్రభుత్వం ఉందన్నారు. అభివృద్ధికి చిరునామా ప్రభాకర్ చౌదరిని, అభివృద్ధి కారకుడు ప్రధాత ఆయనే అని పేర్కొన్నారు.

నారాలోకేష్‌తో తెలుగుదే పార్టీ వీరాభిమాని గణేష్

నారాలోకేష్‌తో తెలుగుదే పార్టీ వీరాభిమాని గణేష్

గార్లదిన్నె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని గణేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ చేపట్టినటువంటి యువగళం పాదయాత్రలో శింగనమల నియోజకవర్గం ప్రారంభం నుంచి మరొక నియోజకవర్గంలో ప్రవేశించేంత వరకు ఆయన వెంటే ఈ పాదయాత్ర కొనసాగించడం జరుగుతుందని అందుకు ఆయన అభిమానిగా ఆయనను మర్యాద పూర్వకంగా మర్తాడు గ్రామంలో ఆయన బస కేంద్ర వద్ద కలడం జరిగింది.

యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన మండల టిడిపి నాయకులు

యువగళం పాదయాత్రకు తరలివెళుతున్న టిడిపి నాయకులు

యల్లనూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను తెలుసుకనేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు శుక్రవారం మండల టిడి పి నాయకులు భారీగా తరలివె ళ్లారు. శింగనమల టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు దాదాపు 24 వాహనాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్ యక్రమంలో టిడిపి నాయకులు దొడ్లో రామాంజి నేయులు, శ్రీనివాసులురెడ్డి, సదాశివారెడ్డి, రామకృష్ణారెడ్డి, భార్గవనాయుడు, దొడ్లో హనుమయ, రమణారెడ్డి, రామచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

యాడికి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం వడ్డెర్ల సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. వేసవిని దృష్టిలో వుంచుకుని ప్రయాణీకుల సౌకర్యా ర్థంతో పాటు బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వడ్డెర సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, జనార్ధన, రాజశేఖర్, శంక రయ్య, నాగార్జున, వెంకటరాముడు, నాగేంద్ర, శ్రీనివా సులు, తదితరులు పాల్గొన్నారు.

మనవత్వం చాటుకున్న హీరాపురం ఫయాజ్‌బాష
- పుట్టినరోజు నాడు వృద్ధాశ్రమంలో అన్నదానం, ఇమామ్‌లు, మౌజన్లకు ఆర్థిక సాయం

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న ఫయాజ్‌బాష

ఇమామ్‌లు, మౌజన్లకు ఆర్థిక సాయం చేస్తున్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి నాయకులు, 2వవార్డు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాష ఇటీవల కాలంలో ఫయాజ్‌బాష ట్రస్ట్ ద్వారా ఏదో ఒక రూపంలో పలువురికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఇందులో భాగంగానే రంజాన్ మాసం పుర స్కరించుకుని ఆయన ఫయాజ్‌బాష ట్రస్ట్ ద్వారా ఇమాములు, మౌజన్లకు రంజాన్ తోఫాతో పాటు ఒక్కొక్క ఇమామ్‌కు 6500 రూపా యలు, మౌజన్‌కు 3500 రూపాయలను చొప్పున అందచేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాష మాట్లాడుతూ దేవుని దయ వల్ల ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యంగా తన స్నేహితులు తనకు వెన్నె ముకగా వున్నారన్నారు. వారందరి కృషి వల్ల పేదప్రజలు, ము స్లిం మైనార్టీలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తుండడం సంతో షంగా వుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, మైనార్టీలకు ఏ ఇబ్బంది వచ్చినా ఫయాజ్‌బాష ముందుటారనే నమ్మకం ప్రజల్లో నెలకొల్పేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోం దన్నా రు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తామని ఆయన తెలియచేశారు. అదేవిధంగా టిబి పేషం ట్లకు ప్రతి నెలా మందుల కిట్లతో పాటు ఆర్థిక సాయం అందచే యడం జరు గుతోందన్నారు. అదేవి ధంగా శుక్రవారం ఫయా జ్‌బాష జన్మదినం సందర్భంగా వైసిపి నాయకులు, మైనార్టీ సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆయ నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం ఎదురుగా వున్న శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఫయాజ్‌బాష స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వృద్ధులు ఆయనను ఆశీర్వ దించారు. కొద్దిసేపు అవ్యతాతలతో ఫయా జ్‌బాష ముచ్చటించి వాటి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్ యక్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మసీదు, మదరసా ఉర్దూపాఠశాలకు భూమిపూజ

పాఠశాలకు భూమిపూజ నిర్వహిస్తున్న ఆలూరి రమణరెడ్డి

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నూతనంగ నిర్మిస్తున్న వైయ స్సార్ జగనన్న కాలనిలో శుక్రవారం వైసీపీ మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ముస్లీం విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు ఉర్దూ లోకూడ ఉన్నత చదువులు చదివేందుకు ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గతంలో ఉర్దూ పాఠశాల లేదని ప్రస్తుతం ఈ పాఠశాల నిర్మాణం పూర్తి అయితే ముస్లీం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన

పరిపాలన చేతకాదు.. సలహాదారుల మాట వినరు..

- రాష్ట్రంలో చట్ట వ్యతిరేక పాలన నడుస్తోంది - యువగళానికి మంచి స్పందన వస్తోంది - సినీ నటుడు బాలకృష్ణ

అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో చట్ట వ్యతిరేక పాలన నడుస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాలన చేతకాదు.. సలహాదారుల మాట కూడా వినం ని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో సైకో మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం వదిలి వెళ్లాల్సి వస్తుందని కులాల రొచ్చు, నవరత్నాల మాయలో పడొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైసీపీ పాలన విసుగు చెందే వైసీపీ ఎమ్మెల్యేలు కూడా మా పార్టీ వారికి టచ్‌లో ఉన్నారని, ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు నుంచి యువగళం పాదయాత్ర శుక్రవారం ఉదయం ప్రారం భమైంది. మర్తాడులో పాదయాత్ర క్యాంపు వద్ద విలేకర్లతో బాలకృష్ణ మాట్లాడుతూ.. యువతకు తెలుగుదేశం ఏం చేసింది.. ఇప్పుడు ఏం చేయబోతోందని తెలియజేసేందుకే యువగళం కార్యక్రమం అన్నారు. యువనాయకుడు నారాలోకేష్ యువగళం పేరుతో ప్రారంభించిన పాద యాత్రకు అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాల్లో అసంతృప్తి ఉంది. ఈ పాలన చూసే వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. వైసీపీ పాలనలో పరిశ్రమలు రాలేదు, పెన్షన్లు నిలిపివేశారు, ఉద్యోగులకు కష్టాలు వచ్చాయి, కరెంటుతోపాటు, పెట్రోల్, డీజిల్, చెత్త అన్ని పన్నులు పెంచారు. శాండ్ మాఫియాను ఎదురిస్తే.. దాడులు చేసేందుకు సిద్ధం అవుతు న్నారు. రాజధాని అమరావతిలో అభివృద్ధి అంతా నిలిచిపోయింది. అమరావతి కోసం రైతులు చేస్తున్న ఉద్యమాలకు అడ్డంకులు కలిగిస్తు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో బాదుడు లేనివారు ఉన్నారా.. వినాశనం కానివి ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా ఊసే లేదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభు త్వం వస్తే, పోలవరం పూర్తి చేస్తామన్నారు. నాలుగేళ్లైనా ఊసేలేదు. ఈ పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్ర అభివృద్ధి అడు గంటింది. మళ్లీ వైసీపీ మాయలో పడి ప్రజలుఓట్లు వేస్తే రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని, మరో శ్రీలంక అవుతుందని, ఈ విషయాలు తెలుసుకుని టీడీ ని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ చూడాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే బాలకృష్ణ

సంక్షేమాలకు ఆద్యుడు వైఎస్ జగన్

- మహిళలపై జగన్‌కు ప్రత్యేక అభిమానం - లోకేష్‌వి పిల్ల చేష్టలు - పెనుకొండ అభివృద్ధిలో నిరంతరం శ్రమిస్తా - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

సోమందేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో బిశృదవ్వి చెంది కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని తీర్చి దిద్దే రీతిలో నడుం బిగించాలని వారి అభివృద్ధే ధ్యేయంగా తమ వైకాపా ప్రభుత్వం పని చేస్తుందని పెనుకొండ ఎమ్మెల్యేమాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమాలకు ఆద్యుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2019కి మునుపు నాడు పాదయాత్రలో 3,628 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన సందర్భంలో కోట్లాది మంది ప్రజల హృదయాల ఘోషను ప్రత్యక్షంగా విని దానికి ప్రత్యామ్నాయంగా నవరత్నాల పేరుతో అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ రంగానికి పెద్ద పీట వేయడం జరిగిం దన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందా లని, వారికి ఎన్నో లబ్ది చేకూర్చే పథకాలు చేకూర్చి స్వాంతన చేకూర్చిన ఘనత జగన్‌దే అన్నారు. చంద్రబాబు హయాంలో 23వేల కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేస్తామని నమ్మబలికి కేవలం 3వేల కోట్లు మాత్రమే చేయడం జరిగిందని, అదే విధంగా ఎన్నికల ముందు రూ.10వేలు డ్వాక్రామహిళల ఖాతాల్లోకి ఎన్నికల తాయిలంగా చెల్లించడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పటికీ సుమారు 25వేల కోట్ల పైబడి డ్వాక్రా మహిళలకు మూడు విడుతల ద్వారా ఆసరా పథకం కింద రుణ సౌలభ్యాన్ని దాని ఫలాన్ని వారికి అందించడం జరిగిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయా ంలో డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ, సున్నా వడ్డీలు వచ్చేవన్నారు. చంద్ర బాబు హయాంలో ఇంటికో ఉద్యోగం, మహిళలకు సెల్‌ఫోన్లు, బంగారు ఆభరణాల పై రుణాల మాఫీ, వంటి 600 హామీలతో మహిలను మోసం చేయడం మరువరాని విషయం అన్నారు. చంద్రబాబు తనయుడు లోకేష్ ఇటీవల కాలంలో యువగళం పాదయాత్ర పేరుతో రాయలసీమ జిల్లాల పర్యటిస్తూ తమ అధినేత జగన్‌ను స్థానిక ఎమ్మెల్యేను అక్కడి నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. గడిచిన ఐదేళ్ల టీడీపీ పాలనలో పెనుకొండ అభివృద్ధి శూన్యమన్నారు. పార్థసారథి మాటలు చేతల వరకు జరగలేదన్నారు. ప్రస్తుతం 200 కోట్లతో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మెడికల్ కాలేజీని పెనుకొండ ప్రాంత ంలో శరవేగంగా ఏర్పాటు చేయడానికి నిర్మాణపు పనులు జరుపుతున్నామన్నారు. నిన్నటి రోజు రాష్ట్ర ప్రజల సౌలభ్యార్థం ఫ్యామిలిటీ డాక్టర్ కార్యక్రమాన్ని తమ అధినేత ప్రారంభించామన్నారు. రాబోయే రోజుల్లో పెనుకొండ అభివృ ద్ధికి కట్టుబడి పని చేస్తాని, పత్రి మారు మూల పల్లెకు సైతం తారు రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండలానికి సంబంధించి 756 సంఘాలకు 5.94 కోట్లు ఆసరా మొత్తాలను చెక్కు రూపంలో అందించారు. అంత కు మునుపు ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావం వెంట జగన్ వెంట నడవడం జరిగిందన్నారు. దశాబ్ద కాలంగా పని చేస్తున్న తమను గుర్తించి నేడు ఎమ్మెల్సీని కట్టబంఎట్టడం జగన్ ఉదార స్వభావానికి నిదర్శ నం అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని, పెనుకొండ అభివృద్ధితోపాటు ఉమ్మడి జల్లిల అభివృద్ధికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల నృత్యాలు ఎమ్మెల్యేతోపాటు సభికులను అలరించాయి. వారికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, స్వయాన మెమెంటోలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ నరసింహమూర్తి, రామాంజి, సోదరుల కుమార్తెలు, జగన్ మామ పాటకు అలరించిన నృత్యా లకు సభ మొత్తం మంత్ర ముగ్ధమైంది. సభకు వచ్చిన వారు చిన్నారులను అభినందించారు. కార్యక్ర మంలో ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటి సిడిసి అశోక్, కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు ఏపిడిఎస్ నరసింహ మూర్తి, ఉపసర్పంచు వేణు, పల్లు రామాల సర్పంచులు పలువురు ఎంపిటి సిలు, కోఆప్షన్ మెంబర్లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హరిత, వెలుగు ఏపిఎంతోపాటు సిబ్బంది వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పిటిసి డిసి అశోక్, మహిళలు

ప్రజాసేవలో తరిస్తూ నాలుగేళ్ళుగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న టీడీ 'కిట్టు'

- తన సొంత నిధులతో శుద్ధ నీటి కేంద్రం ఏర్పాటు - ఉచితంగా రక్షిత తాగునీరు సరఫరా

నల్లమాడ, ఏప్రిల్ 07 ప్రభాతవార్త,

సమాజాభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో మౌళికసదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజాసేవే పరమావధిగా దూసుకెళ్తూ తనకున్న దాంట్లో ఇతరులకు సహాయపడుతూ ప్రజాసేవలో తరిస్తున్న నల్లమాడకు చెందిన వైఎస్సార్‌సీపీ యువనేత టీడి క్రిష్ణసుమన్‌రెడ్డి గత నాలుగేళ్ళుగా నల్లమాడ, సమీప గ్రామాల ప్రజలకు ఉచితంగా రక్షిత తాగునీటిని అందిస్తూ ప్రజల దాహం తీరుస్తున్నారు. నల్లమాడ, పరిసర గ్రామాల్లో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉంది. వాటికి తోడు గత కొంతకాలంగా సత్యసాయి తాగునీరు సైతం గత కొంతకాలంగా సరఫరా కావడం లేదు. ప్రతియేటా వేసవి కాలంలో బోరుబావుల్లో నీరు ఇంకిపోయి నల్లమాడ, పరిసర గ్రామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నమవుతోంది. తాగునీటి కోసం ఆయా గ్రామాల ప్రజలు వ్యవసాయ బోరుబావులను ఆశ్రయించడం పరిపాటిగా మారింది. దీన్ని దృష్టి లో పెట్టుకొని ప్రజలకు ఉచితంగా శుద్ధి నీటి జలాన్ని అందించాలన్న సంకల్పంతో నాలుగేళ్ళ క్రితం టిడీ క్రిష్ణసుమన్‌రెడ్డి అందుకు తన నివాస ప్రాంగణం వెనుక సోదరులు టీడీ రఘునాథరెడ్డి,టీడీ కేశవరెడ్డి సహకారంతో దాదాపు రూ.20లక్షలు తన సొంతనిధుల వెచ్చించి ఉచిత తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి గత నాలుగేళ్ళుగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 10వేల మంది ప్రజల దాహార్తీ తీరుస్తూ తన ఉదా రతను చాటుకుంటున్నాడు. నల్ల మాడ పట్టణమే కాక చుట్టు పక్కల రెండు కిలోమీటర్ల వరకు గ్రామాల ప్రజల సైతం ప్లాంట్ వద్దకు వచ్చి రక్షిత తాగు నీటిని బిందెలు, క్యాన్లతో తీసుకెళ్తున్నారు. నీటి సరఫ బాధ్యతను సోదరుడు టీడీ కేశ వరెడ్డి పర్యవేక్షి స్తున్నారు. ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ చార్జీలు, మోటర్లు, ఫిల్టర్లు, మరమ్మతుల తదితర ఖర్చులకు ప్రతి యేటా రూ.6లక్షలు తన సొంత నిధు లతో ఖర్చు చేస్తున్నారు. నల్లమాడలో మద్యతరగతి కుటుంబంలో జన్మించిన టిడీ క్రిష్ణసుమన్‌రెడ్డి స్వశక్తితో ఎదిగి సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నాడు. రాష్ట్ర మైఎస్సార్‌సీపీ నేతగా అంచలంచెలు ఎదిగి వృత్తి రిత్యా వ్యాపారంలో స్థిరపడి ఎంతో మంది నిరుద్యో గులకు ఉపాధి కల్పిస్తున్నారు. ప్రజల ప్రయోజనాలకు పోరాటాలు చేస్తూనే పేదపిల్లల విద్య, వసతులు, మహిళల్లో చైతన్యం, అనారోగ్య పీడితులకు ఆర్థికసాయం అందించడం ఇతర కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాలను ఓదారుస్తూ వారిలో మానసికస్థైర్యాన్ని నింపడంతో పాటు ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నారు. పేదరికం ఎలా ఉంటుందో తనకు తెలుసని, పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో విద్యార్థులకు తనవంతు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిల స్ఫూర్తితో ప్రజలకు తనవంతు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో గత నాలుగేళ్ళుగా నల్లమాడ ప్రాంత ప్రజలకు ఉచిత తాగునీరుతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి తెలిపారు.

నల్లమాడలో ఉచితంగా రక్షిత తాగునీటిని అందిస్తున్న దృశ్యం

ముస్లింలకు ఎమ్మెల్యే బాలయ్య ఇఫ్తార్‌విందు

- శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద ఎమ్మెల్యే నివాళి

హిందూపురం టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆలిహాలాల్ పాఠశాల మైదానంలో శుక్రవారం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఇచ్చారు. అంతకు ముందు పట్టణంలోని నానెప్పనగర్‌లో రోట రీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధనీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మీడి యాతో మాట్లాడు తూ హిందూపురం పట్టణానికి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని తీసుకొచ్చామని పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు గత ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపా రు. రోటరీక్లబ్ ఆధ్వర్యం లో మంచినీటిప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవి ధంగా పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహం వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పిఎ శ్రీనివాసరావు, తేదేపా సీనియర్ నాయకులు జెవిఎస్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ఇస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

నీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శ్రీ సంగమేశ్వర రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దంపతులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సంగమేశ్వర రథోత్సవం శుక్రవారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపు రామచంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. వేద పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామివారి ప్రతిమను ఆలయ పుర వీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం రథోత్స వంపై ఆశీనులను చేసి ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకిం చడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారి రథోత్సవాన్ని, శివనామస్మరణం చేస్తూ ఆలయం నుంచి వేదావతి ఒడ్డు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి మెంబర్లు, వారితో పాటు ఎంపిపి యువ పద్మ, ఉప ఎంపిపి కందేపల్లి రమేష్, సర్పంచు కృష్ణ, రాయదుర్గం మున్సిపల్ వైర్మన్ గౌని ఉపేందర్‌రెడ్డి, కణేకల్లు మాజీ ఎంపిపి రాజ్‌గో పాల్‌రెడ్డి, కణేకల్లు మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు అధ్యక్షులు హనుమాపురం తిమ్మప్ప, శివసాయిబాబా, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి వెంకటాక్షిపతి రెడ్డి, కోటిరెడ్డి, దేవన్న, ఆంజినేయులు, తిప్పేస్వామి, ఆలయ ధర్మకర్త జనార్దన్, కరిబసప్ప, ప్రభాకర్‌గౌడ్, ఉద్దేహాళ్ కృష్ణ, ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రథాన్ని లాగుతున్న దృశ్యం

స్వామివారిని ప్రతిమను ఊరేగిస్తున్న దృశ్యం

800 మంది ముస్లింలకు రంజాన్‌తోఫా పంపిణీ - టిడిపి నగర కార్యదర్శి ముక్తియార్

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ ఆధ్వర్యంలో 800 మంది ముస్లింలకు రంజాన్‌తోఫా పంపిణీ చేశారు. నగరంలోని ఓల్డ్ టౌన్‌లో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు పేద ముస్లింలకు రంజాన్ పండుగ పురస్కరించుకుని పంపిణీ చేసినట్లు ముక్తియార్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఏటా రంజాన్ తోఫా పంపిణీ చేస్తామన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి రంజాన్ మాసంలో రంజాన్‌తోఫా పంపిణీ చేసే వారిని, పేద ముస్లింలకు ఇది ఎంతో తోడ్పాటు ఇచ్చేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముస్లింలకు తీవ్ర అన్యాయం చేసిందని, అనేక పథకాలను రద్దు చేసి ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు.

పంపిణీకి సిద్ధంగా ఉన్న రంజాన్ తోఫా

రంజాన్‌తోఫాను అందజేసిన దృశ్యం

ప్రజాకర్షన పాలన జగనన్నతోనే సాధ్యం

- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు - గడప గడప మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే దుద్దుకంట

నల్లమాడ ఏప్రిల్ 07 ప్రభాతవార్త,

ప్రజాకర్షన పాలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నేడు వైఎస్ జగనన్నకే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లి పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై గడప గడపకు తిరిగి ప్రభుత్వం ద్వార ఆ కుటుంబానికి అందిన పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 95శాతం హామీలను నెరవేర్చారని, ఇవ్వనీ హామీ లను కూడ అమలు చేశారని గుర్తుచేశారు.రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయకుండ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతు ందన్నారు. ఒక్కోకుటుంబానికి అమ్మవడి, రైతు బరోసా,వైఎస్సార్ ఆసరా మరెన్నో పథకాలు అందించడం మన ముఖ్య మంత్రికే సాధ్యమైందన్నారు.ప్రజల అభి వృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అర్హులైన వారికి త్వరలోనే నూతన ఫించన్లు, పక్కాగృహాలు మంజూ రు చేస్తామని, దరఖాస్తు చేసు కున్న ప్రతి రైతుకూ వైఎస్సార్ జలకళ పథకం కింద ఉచి తంగా బోరు వేస్తామని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కన్వీనర్ కుళ్ళాయ్ నాయక్, సర్పంచులు రజనీ కాంత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడప మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట

రెండవ సారి జగన్ మఖ్యమంత్రి కావడమే లక్ష్యం - కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

నల్లమాడ ఏప్రిల్ 07 ప్రభాతవార్త,

రెండవ సారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిక కావడమే తమ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చారుపల్లి, సి రెడ్డివారిపల్లి గ్రామాలల్లో కుమారుడు చక్రదర్‌రెడ్డితో కలిసి కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు దుశ్శాలవ, పూలమాలతో ఆయనకు ఘనంగా సత్కరించి గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే ఉద్దేశ్యంతో తాను ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో కూడ ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. వైసీపీ అధిష్ఠానం నిర్ణయానికి పార్టీలోని ప్రతి ఒక్కరు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుంద న్నారు. తాను ఎవరికి వ్యతిరేకం కాద ని వచ్చే ఎన్నికల్లో అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్న వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట బయపురెడ్డి, జయ రామిరెడ్డి, రామచంద్ర, ప్రతాప్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, కిష్టప్ప, కొత్త కోట సర్పంచు కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు అనే మాట అందినోటా వినిపించాలని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పొడరాళ్ళ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు పేదవారి ముఖాల్లో ఆనందం వెల్లివిరు స్తోం దని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజా పరిపాలనంటే ఇలా ఉంటుందా అనేది అందరికి తెలిసి వచ్చిందన్నారు.పేదవారికి ఇంత చక్కగా సాయం అందించవచ్చునా అనేది జగనన్న మార్పు పరిపాలనతో చేసి నిరూపించాడని అందుకే జగనన్నే మన భవిష్యత్తు అని నినాదిద్దామ న్నారు.ఊరు వాడ చిన్నాపెద్దా అంతా కలసి జగనన్న కోసం కలసి నడుద్దామన్నారు. ఎందు కంటే పిల్లలకు జగనన్న కావాలి ఒక మేనమా మలా చదివిస్తున్నాడు. కాన్వెంట్ బడికి పంపినట్లు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, షూస్,యూని ఫారాలిచ్చి గొప్పోళ్ళ పిల్లలను పంపినట్లు పేదోళ్ళ పిల్లలను బడికి పంపిస్తున్నాడు.ఉన్నత చదువులు చదివేవారికి ఫీజు రీయం బర్స్ మెంట్లు చేస్తున్నాడు అందుకని పిల్లలు చదువుకునే విద్యార్థులందరు కూడ జగనన్నే మా భవిష్యత్తు అనాలి అని ప్రజల హర్షధ్వానాల మధ్య తెలి పారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణ రెడ్డి, ఎంపిపి సునీత, జడ్పిటీసి నీలం భాస్కర్, వైసిపి సీనియర్ నాయకులు చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజి సింగిల్ విండో అధ్యక్షులు నాగలింగా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పసూలూరు బయపరెడ్డి, కన్వీనర్ నరేష్,వైస్ ఎంపిపిలు రామ్ గోపాల్,సాకే లక్ష్మినారాయణ, సర్పం చులు ఎర్రిస్వామి, పార్వతి, వైస్ సర్పంచు ఆదినారాయణ, మనేరి కొండ మ్మ, ఎంపిటిసి శివారెడ్డి, అశోక,పురుషోత్తం, పెద్దకొండయ్య, చికెన్ నారా యణస్వామి, బుల్లే నారాయణస్వామి, రంగా(రాయల్), అనంత, పలువురు వైసిపి నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి,ప్రజాప్రతినిధులు

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వవార్డులో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తిరిగి మీరే మా ఎమ్మెల్యే కావాలని వైసిపి శ్రేణులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా వుందన్నారు. వైసిపి శ్రేణులకు ఎన్ని కష్టాలు వచ్చినా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సత్కరించిన దృశ్యం

అశ్వవాహనంపై దర్శనమిచ్చిన శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్,

ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో ప్రధాన అర్చకులు సుబ్బారావు, వెంకటరావు, యోగానంద శర్మల ఆధ్వర్యంలో సా వ్మివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్